దరఖాస్తుల ఆహ్వానం

డిచ్‌పల్లి/ శక్కర్‌నగర్, మార్చి 20 : సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సమన్వయకర్త సంగీత, బోధన్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురకుల పాఠశాల ప్రిన్సిపాల్ పూర్ణచందర్‌రావు బుధవారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. ఈనెల 23వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, ప్రవేశపరీక్ష వచ్చే నెల 21వ తేదీన ఉంటుందని పేర్కొన్నారు.

వడ్డీ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

ఖలీల్‌వాడి, మార్చి 20 : వడ్డీ వ్యాపారులపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని బహుజన లెఫ్ట్ పార్టీ (బీఎల్పీ) రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ కోరారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజలు వారి అవసరాల కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తే, కోట్ల విలువైన ఆస్తులను లక్షలకు సేల్ డీల్ చేసుకొని కాజేస్తున్నారని ఆరోపించారు. ఇటీవల వినాయక్‌నగర్‌కు చెందిన వడ్డీ వ్యాపారి కోటిన్నర రూపాయల విలువైన ఇంటిని రూ. 50 లక్షలకు సేల్‌డీడ్ చేయించుకున్నాడని, సదరు ఇంటికి వెళ్లి బెదిరింపులకు పాల్పడ్డాడని తెలిపారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు చర్యలు లేవని, వడ్డీ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

క్వింటాలు ధాన్యానికి రూ.2400 మద్దతు ధర అందజేయాలి

డిచ్‌పల్లి, మార్చి 20 : ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను త్వరగా ఏర్పాటు చేయించాలని మాజీ మంత్రి మండవ వెంకటేశ్వర్‌రావు కోరారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. క్వింటాలుకు మద్దతు ధర రూ.2400 ఇచ్చి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

వర్ని, మార్చి 20 : రైతులకు మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. రైతుబంధు సమితి మండల కన్వీనర్ సింగంపల్లి గంగారాం ఆధ్వర్యంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. వరి కోతలు ప్రారంభమై 10 రోజులు కావస్తున్నా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ఊసెత్తడం లేదని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో వరికోతలు ప్రారంభం కాగానే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేవారని గుర్తుచేశారు. సమావేశంలో వైస్ ఎంపీపీ దండ్ల బాలరాజు, బీఆర్ఎస్ వర్ని మండల అధ్యక్షుడు కల్లాలి గిరి, శ్రీనగర్ రాజు, పండరి, రాజు, సరిచంద్ నాయక్, శ్రీధర్ పాల్గొన్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురి మృతి

బాల్కొండ, మార్చి 20 : బాల్కొండ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతిచెందారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన రోహిత్‌కుమార్ (25), సత్యేంద్రకుమార్ పటేల్ తెల్లవారుజామున బైక్‌పై హైదరాబాద్ నుంచి వస్తుండగా 44వ నంబర్ జాతీయ రహదారిపై శ్మశానవాటిక ఎదుట వాహనం అదుపు తప్పి రెయిలింగ్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో రోహిత్ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై గోపి తెలిపారు.

వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి..

44వ నంబర్ జాతీయ రహదారిపై ఇండియన్ పెట్రోల్ బంక్ వద్ద గుర్తుతెలియని వ్యక్తిని ఓ వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. జూనియర్ అసిస్టెంట్ రాపల్లి సురేశ్ ఫిర్యాదు మేరకు ఎస్సై గోపి ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకున్నారు.

చేపల వేటకు వెళ్లి మరొకరు..

నవీపేట, మార్చి 20 : మండలంలోని మిట్టాపూర్ గ్రామానికి చెందిన మేకల లింగం(44) బాసర గోదావరి నదిలో బుధవారం చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందినట్లు ఎస్సై యాదగిరిగౌడ్ తెలిపారు. గోదావరిలో చేపలు పట్టే క్రమంలో వలలో చిక్కుకొని ఊపిరి ఆడక మృతి చెందినట్లు ఆయన తెలిపారు. మృతుడికి భార్య లావణ్య, కూతురు, కుమారుడు ఉన్నట్లు చెప్పారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

గోదావరి నదిలో దూకి ఆత్మహత్య

రెంజల్, మార్చి 20 : మండలంలోని కందకుర్తి గ్రామ సమీపంలో బండ్రపల్లి పోశెట్టి (39) గోదావరినదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు రెంజల్ ఎస్సై సాయన్న బుధవారం తెలిపారు. ఎడపల్లి మండలం అంబం గ్రామానికి చెందిన బండ్రపల్లి పోశెట్టి.. మహిళా సంఘంలో రూ.2 లక్షల అప్పు తీసుకున్నాడు. భార్య కూడా పుట్టింటికి వెళ్లింది. దీంతో జీవితంపై విరక్తి చెంది ఈ నెల 11న ఇంటి నుంచి వెళ్లి గోదావరినదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడగా శవం నది ఒడ్డుకు కొట్టుకువచ్చినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, శవపరీక్ష నిమిత్తం మృతదేహాన్ని దవాఖానకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటు

ఎన్నికైన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు

కమ్మర్‌పల్లి, మార్చి 20 : మండలంలోని కోనాసముందర్ జడ్పీ హైస్కూల్‌లో అమ్మ ఆదర్శ పాఠశాల నూతన కమిటీని బుధవారం ఎన్నికున్నారు. అధ్యక్షురాలిగా నస్రీం బేగం, కన్వీనర్‌గా బద్రి మధుపాల్, సభ్యులుగా పత్రి నందిని, మునుగంటి మౌనిక, గాజనబోయిన మమత, సుద్దపల్లి లత, ఘనపురం సింధు, కట్ట విజయ, గోపు సంధ్య, సమ్ముల లత, గుమ్ముల స్వప్న, పత్రి లత, జక్కుల రూప, కళ్ల రాజేశ్వరి ఎన్నికైనట్లు హెచ్ఎం మధుపాల్ తెలిపారు.

కులగణనతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యం

సమావేశంలో మాట్లాడుతున్న పిడమర్తి రవి

డిచ్‌పల్లి, మార్చి 20 : కులగణనతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమని, అన్ని కులాల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అభిప్రాయం వ్యక్తం చేశారు. మాదిగల పార్లమెంట్ నియోజకవర్గ సదస్సులో భాగంగా మండలంలోని ధర్మారం (బీ)లో బుధవారం ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. కులగణన చేయకుండా బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని, తద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కులాల్లో సుదీర్ఘంగా ఉన్న సమస్యలు అలాగే ఉండిపోయాయని అన్నారు. కులగణన చేస్తేనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమవుతుందన్నారు. ఉత్తర తెలంగాణ ప్రజలు అల్లర్లు, మతవిద్వేషాలకు తావులేకుండా పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. మాదిగలకు మాయమాటలు చెప్పి వారి ఓట్లతో బీజేపీ అసెంబ్లీ స్థానాలు గెలుచుకున్నదని, ఎస్సీ వర్గీకరణ హామీని నెరవేర్చకుండా కమిటీలతో కాలయాపన చేస్తున్నదని ఆరోపించారు. సమావేశంలో మాదిగ జేఏసీ జిల్లా నాయకులు బరికుంట శ్రీనివాస్, మాదిగ ఉద్యోగస్తుల సంఘం జిల్లా నాయకులు తెడ్డు గంగారాం, ఎంహెచ్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మైస ఉపేందర్, జేఏసీ నాయకులు ఎడవెల్లి సోమనాథం, మాజీ సర్పంచ్ యాదయ్య పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి

అర్వింద్.. పసుపు బోర్డు ఎక్కడ?

సమావేశంలో మాట్లాడుతున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

కంఠేశ్వర్/ ఇందల్వాయి, మార్చి 20 : గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీజేపీ ప్రభుత్వం ప్రకటించిన పసుపు బోర్డు కేవలం ప్రకటనలకే పరిమితమైందని, బోర్డు ఎక్కడ ఏర్పాటు చేశారో ఎంపీ అర్వింద్ తెలుపాలని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ భవన్‌లో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులను మోసం చేసేందుకే బీజేపీ ప్రభుత్వం పసుపు బోర్డు నాటకమాడుతున్నదని ఆరోపించారు. పసుపు బోర్డు నాటకానికి తెరలేపిన అర్వింద్.. అదే నాటకాన్ని కొనసాగిస్తున్నాడని ఎద్దేవాచేశారు. పసుపు బోర్డుపై చిత్తశుద్ధి ఉంటే ప్రకటనలకు పరిమితం కాకుండా.. అధికారికంగా బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. నిజామాబాద్‌లో పసుపు సాగు విస్తీర్ణం తగ్గడంతోనే డిమాండ్‌తో ధర పెరిగిందని తెలిపారు. ఎంపీ అర్వింద్ తన ఐదేండ్ల పదవి కాలంలో జిల్లాకు ఏం చేశారో చెప్పాలని, ఆయనకు సొంత పార్టీలోనే మద్దతు లేదని అన్నారు.

అనంతరం ఇందల్వాయిలో బైపాస్‌ను ఆనుకొని ఉన్న మసీదులో నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే భూపతిరెడ్డి పాల్గొన్నారు. ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.

రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

'కామర్స్'కు ఉజ్వల భవిష్యత్తు

సమావేశంలో మాట్లాడుతున్న రిజిస్ట్రార్ యాదగిరి

డిచ్‌పల్లి, మార్చి 20 : కామర్స్ విద్యార్థులకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉన్నదని టీయూ రిజిస్ట్రార్ యాదగిరి అన్నారు. టీయూలో విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ స్థాయి కామర్స్ విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీసేందుకు ప్రేరణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. రిజిస్ట్రార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ సీనియర్ ప్రొఫెసర్ కృష్ణ చైతన్య మాట్లాడుతూ.. కామర్స్ విద్యార్థులు మార్కెట్‌లో వస్తున్న ఆధునిక మార్పులను అధ్యయనం చేయాలన్నారు. వివిధ కళాశాలల నుంచి వచ్చిన 400 మంది విద్యార్థులు వ్యాసరచన, ఉపన్యాసం, జస్ట్ ఎ మినిట్, ఫేస్ పేయింటింగ్, రంగోలి, కామర్స్ క్విజ్, బిజినెస్ స్కిల్స్ పోటీల్లో పాల్గొన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులు ఏప్రిల్ 23న సికింద్రాబాద్‌లోని ఓయూలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ రాంబాబు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య ఆరతి, ఆర్గనైజింగ్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, ఆర్గనైజింగ్ మెంబర్లు గంగాధర్, శ్వేత, రాజు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి బేస్‌బాల్ పోటీలకు జిల్లా క్రీడాకారులు

క్రీడాకారులను అభినందిస్తున్న బేస్‌బాల్ అసోసియేషన్ ప్రతినిధులు, అధ్యాపకులు

డిచ్‌పల్లి, మార్చి 20 : 10న కరీంనగర్ జిల్లా అంబేద్కర్ స్టేడియంలో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు ప్రతిభ కనబర్చి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. దీప, కీర్తన (సాంఘిక సంక్షేమ పాఠశాల-ధర్మారం), దేవిశ్రీ, సింధూల (సాంఘిక సంక్షేమ కళాశాల -సుద్దపల్లి), వైష్ణవి, నిహారిక (సాంఘిక సంక్షేమ కళాశాల -ఆర్మూర్) ప్రతిభ కనబర్చారు. వీరు ఈ నెల 22 నుంచి 25 వరకు పంజాబ్‌లోని సంగూర్‌లో నిర్వహించే 31వ జాతీయ జూనియర్ బేస్‌బాల్ పోటీల్లో పాల్గొననున్నట్లు బేస్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి వినోద్‌కుమార్ తెలిపారు. క్రీడాకారులను ధర్మారంలోని పాఠశాలలో బుధవారం అభినందించారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ముగ్గురికి జైలుశిక్ష

వినాయక్‌నగర్, మార్చి 20 : జిల్లాలో ట్రాఫిక్ పోలీసులు ఇటీవల నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 9 మంది వాహనదారులు పట్టుబడగా కేసు నమోదు చేశారు. వారికి ట్రాఫిక్ ఆర్ఎస్సై సుమన్ ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. వాహనదారులను కోర్టులో బుధవారం హాజరుపర్చగా.. సారంగాపూర్ గ్రామానికి చెందిన పటాన్ షేర్‌ఖాన్, బోయిగల్లీకి చెందిన సిర్నాపల్లి భూమేశ్, హమాల్‌వాడికి చెందిన పి.రవికుమార్‌కు రెండు రోజుల చొప్పున జైలు శిక్ష విధిస్తూ నిజామాబాద్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ సయ్యద్ ఖదీర్ తీర్పు చెప్పారు. మరో ఆరుగురికి రూ.7 వేల జరిమానా విధించినట్లు నిజామాబాద్ ట్రాఫిక్ ఏసీపీ నారాయణ తెలిపారు.

అంతర్రాష్ట్ర చెక్ పోస్టు వద్ద తనిఖీలు ప్రారంభం

కందకుర్తి ఎక్సైజ్ గది వద్ద విధులు నిర్వహిస్తున్న వివిధ శాఖల అధికారులు

రెంజల్, మార్చి 20 : మండలంలోని కందకుర్తి వద్ద ఏర్పాటు చేసిన అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద అధికారులు తనిఖీలు ప్రారంభించారు. బుధవారం నమస్తే తెలంగాణలో 'చెక్ లేని పోస్టు!' అనే కథనం ప్రచురితం కావడంతో ఉన్నతాధికారులు స్పందించారు. అంతర్రాష్ట్ర సరిహద్దులో నిరుపయోగంగా ఉన్న చెక్‌పోస్టు వద్ద ఎక్సైజ్, పోలీస్, వ్యవసాయ, ఫారెస్టు శాఖల సమన్వయంతో నిరంతరంగా మహారాష్ట్ర- తెలంగాణ వైపు వచ్చి పోయే వాహనాలను తనిఖీలు నిర్వహించాలని, రిజిస్టర్లలో వివరాలను నమోదు చేసిన అనంతరం పంపించాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున మహారాష్ట్ర నుంచి మద్యం, డబ్బులు తరలించే అవకాశం ఉందని, నిఘా కట్టు దిట్టం చేయాలని సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేయడంతో అప్రమత్తమయ్యారు.

తెలంగాణ బీసీ కులాల ప్రధాన కార్యదర్శిగా శివకుమార్

బోధన్, మార్చి 20 : తెలంగాణ బీసీ కులాల ఐక్యవేదిక యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బోధన్‌కు చెందిన శివకుమార్‌ను నియామకం చేశారు. ఈ సందర్భంగా బుధవారం సదరు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాండుయాదవ్, రాష్ట్ర నాయకుడు సంజీవ్ ముదిరాజ్ చేతుల మీదుగా శివకుమార్ నియామకపత్రాన్ని అందుకున్నాడు.

చందూర్ పల్లె దవాఖానకు ఫ్రిజ్ వితరణ

చందూర్, మార్చి 20 : మండలకేంద్రంలోని పల్లె దవాఖానకు చందూర్ గ్రామానికి చెందిన పోలీస్ మిత్ర బృందం రిఫ్రిజిరేటర్‌ను బుధవారం వితరణ చేశారు. కార్యక్రమంలో దాతలు ఘనపురం అశోక్, విష్ణువర్ధన్ గౌడ్, బొట్టి సురేశ్, గాండ్ల గోపి, సృజన్ యాదవ్, దాకడి సాయిలు, ఘనపురం సుధాకర్, కర్లం ప్రకాశ్ అందజేశారు.

దవాఖాన సిబ్బందికి రిఫ్రిజిరేటర్‌ను అందజేస్తున్న పోలీస్ మిత్ర బృందం

23లోగా లైసెన్స్ ఆయుధాలను అప్పగించాలి

■ సీపీ కల్మేశ్వర్ సూచన

వినాయక్‌నగర్, మార్చి 20 : లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో లైసెన్స్ ఆయుధాలను సంబంధిత పోలీస్‌స్టేషన్లలో ఈనెల 23వ తేదీలోగా అప్పగించాలని సీపీ కల్మేశ్వర్ బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. ఆయుధాలు ఠాణాల్లో అప్పజెప్పని వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ ఉత్తర్వుల నుంచి మినహాయింపు కోరేవారు కమిషనరేట్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ ప్రేమ్‌కుమార్-87125 96820ను సంప్రదించాలని సూచించారు.

రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను నిజామాబాద్‌లోని ఆయన నివాసంలో రూరల్, ఎడపల్లి మండలాల నాయకులు బుధవారం కలిశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. బాజిరెడ్డిని నిజామాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించడంపై పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. - సారంగాపూర్/ ఎడపల్లి, మార్చి 20

కాటివాగులో వృద్ధుడి మృతదేహం లభ్యం

రుద్రూర్, మార్చి20 : రుద్రూర్ శివారులోని కాటివాగులో చాకలి నాగయ్య(70) మృతదేహం బుధవారం లభ్యమైంది. రుద్రూర్‌కు చెందిన చెందిన చాకలి నాగయ్య నాలుగు రోజుల క్రితం ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగిరాలేదు. కట్టెలు కొట్టేందుకు వెళ్లిన వ్యక్తులు మృతదేహాన్ని గుర్తించి స్థానికులు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు విచారణ చేపట్టి, చాకలి నాగయ్య మృతదేహంగా గుర్తించారు. నాగయ్యకు ఫిట్స్ ఉండేదని, ప్లాస్టిక్ కాగితాలు ఏరుకొని జీవనం కొనసాగించేవాడని తెలిపారు. మృతుడి అక్క నాగవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై అప్పారావు తెలిపారు.

'బార్' ఎన్నికలకు ముగిసిన నామినేషన్ల స్వీకరణ

వినాయక్‌నగర్, మార్చి 20 : నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో అభ్యర్థుల నామినేషన్ల స్వీకరణ బుధవారంతో ముగిసిందని ఎన్నికల అధికారులు వెల్లడించారు. అధ్యక్ష పదవికి జగన్‌మోహన్ గౌడ్, సాయారెడ్డి రెండు నామినేషన్లు, ప్రధానకార్యదర్శి పదవికి ముగ్గురు, ఉపాధ్యక్ష పదవికి ఇద్దరు, స్పోర్ట్స్/కల్చరల్ పదవికి ఇద్దరు, మిగిలిన పదవులకు ఒక్కొకరు నామినేషన్లు వేశారని ఎన్నికల అధికారి అయుధాల సుదర్శన్, సహాయక అధికారి నారాయణ దాస్ తెలిపారు. నేడు (గురువారం) స్క్రూటిని నిర్వహించనున్నట్లు తెలిపారు.

మేడిచర్ల ప్రభాకర్‌రావుకు కీర్తి పురస్కారం

సుభాష్‌నగర్, మార్చి 20 : జిల్లాకేంద్రానికి చెందిన ప్రముఖ కవి మేడిచర్ల ప్రభాకర్‌రావుకు పద్య రచన విభాగంలో కీర్తి పురస్కారం దక్కింది. హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారాల ప్రదానోత్సవం - 2022 కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయ ప్రాంగణంలో బుధవారం నిర్వహించారు. మేడిచర్ల ప్రభాకర్‌రావుకు డాక్టర్ కేవీ రమణాచారి కీర్తి పురస్కారాన్ని అందజేసి, సన్మానించారు. ఆయనను జిల్లా కవులు అభినందించారు.

గ్రామాల్లో ఎంపీడీవో పర్యటన

భీమ్‌గల్, మార్చి 20 : మండలంలోని రూప్లాతండా, మూడు గుడిసెల తండా గ్రామాల్లో ఎంపీడీవో సంతోష్‌కుమార్ బుధవారం పర్యటించారు. ఆయా గ్రామాల్లోని నర్సరీలు, గ్రామపంచాయతీ కార్యాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక పాఠశాలలను పరిశీలించి, పంచాయతీ కార్యదర్శులతో పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యపై సమీక్షించారు. కార్యక్రమంలో ఉపాధిహామీ ఏపీవో నర్సయ్య, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

మోర్తాడ్, మార్చి 20 : కామర్స్ సబ్జెక్ట్ బోధించేందుకు అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పెద్దన్న బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పీజీలో 55 శాతం మార్కులు, నెట్, సెట్, పీహెచ్‌డీ కలిగి బోధనలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న వారు నేడు (గురువారం) ఉదయం 11 గంటలకు మోర్తాడ్ డిగ్రీ కళాశాలలో దరఖాస్తుతోపాటు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూకు హాజరుకావాలని సూచించారు.

జిల్లాకు రూ.16 కోట్ల వడ్డీ లేని రుణాలు

అడిషనల్ డీఆర్డీవో రవీందర్

సమావేశంలో మాట్లాడుతున్న రవీందర్

సారంగాపూర్, మార్చి 20 : ప్రభుత్వం జిల్లాకు వడ్డీ లేని రుణాలు రూ.16 కోట్లు మంజూరు చేసిందని అడిషనల్ డీఆర్డీవో రవీందర్ వెల్లడించారు. నగర శివారులోని పాంగ్రాలో ఉన్న రూరల్ మండల ఐకేపీ కార్యాలయంలో ఇందూరు జిల్లా మహిళా పరస్పర సహకార సమాఖ్య అధ్యక్షురాలు రాధ అధ్యక్షతన బుధవారం నిర్వహించిన కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో డ్వాక్రా సంఘాలకు రూ.20లక్షల వరకు రుణాలు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. మహిళలు సద్వినియోగం చేసుకునేలా చూడాల్సిన బాధ్యత జిల్లా సమాఖ్య సభ్యులు, ఐకేపీ అధికారులు, సిబ్బందిపై ఉందన్నారు. బ్యాంకు లింకేజీ రూ.1032 కోట్ల రుణ లక్ష్యం సాధించడం అభినందనీయమన్నారు. సభ్యులకు బీమా సదుపాయం కల్పిస్తామని, సాధారణ మరణం చెందితే రూ. 2 లక్షలు, యాక్సిడెంటల్‌గా మరణిస్తే రూ.10లక్షలు బీమా సదుపాయం వర్తిస్తుందని వెల్లడించారు. సమావేశంలో డీపీఎంలు శ్రీనివాస్, మారుతి, సాయిలు, నీలిమ, సంధ్యారాణి, ఏపీఎంలు మహేశ్ కుమార్, ప్రసాద్, రవీందర్, జిల్లా, మండల సమాఖ్య సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

18 గ్రామాలకు చెత్త సేకరణ వాహనాల పంపిణీ

వాహనాలను ప్రారంభిస్తున్న అధికారులు

మోర్తాడ్, మార్చి 20 : గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఇందుకోసం అధికారులు కృషిచేయాలని డీటీ సుజాత, ఎంపీవోలు శ్రీధర్, శివచరణ్ అన్నారు. నియోజకవర్గంలోని మోర్తాడ్, ఏర్గట్ల, మెండోరా తదితర మండలాల్లోని 18 గ్రామాలకు చెత్తసేకరణ చేసే వాహనాలను మోర్తాడ్ మండలకేంద్రంలో బుధవారం పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం ఐసీఐసీఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాహనాలను అందజేశామని ఫౌండేషన్ డీవో అఖిల తెలిపారు. కార్యక్రమంలో ఏవో అబ్దుల్ మాలిక్, ఐసీఐసీఐ ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీనివాస్, సాయి, మధు, రాజేశ్, మహేందర్, హరీశ్, మౌనిక, దేవేందర్ పాల్గొన్నారు.

పాఠశాలల పరిశీలన

కార్యక్రమంలో మాట్లాడుతున్న మోడల్ స్కూల్స్ జాయింట్ డైరెక్టర్ సరోజినీదేవి

బాల్కొండ/మాక్లూర్, మార్చి 20 : బాల్కొండ ఆదర్శ పాఠశాలను మోడల్ స్కూల్స్ జాయింట్ డైరెక్టర్ సరోజినీదేవి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా తొమ్మిదో తరగతి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంతోపాటు భయం వీడి పరీక్షలకు సన్నద్ధతపై అవగాహన కల్పించారు. అనంతరం ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. నోడల్ అధికారి నవీన్, ప్రిన్సిపాల్ శంకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మాక్లూర్ మండల కేంద్రంలోని కేజీబీవీని డీఈవో దుర్గాప్రసాద్ బుధవారం తనిఖీ చేశారు. పది పరీక్షలు రాసిన విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆయన వెంట ప్రత్యేకాధికారిణి సవిత, ఉపాధ్యాయులు ఉన్నారు.

పౌష్టికాహారంతోనే తల్లీబిడ్డలకు ఆరోగ్యం

యానంపల్లిలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న డీడబ్ల్యూవో రసూల్‌బీ, సిబ్బంది

భీమ్‌గల్ ఐకేపీ కార్యాలయంలో సామూహిక సీమంతం నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది

కోటగిరి / డిచ్‌పల్లి/ మోస్రా (చందూర్)/ బోధన్ రూరల్/ భీమ్‌గల్, మార్చి 20 : జిల్లాలోని పలు ప్రాంతాల్లో పోషణ్ పక్వాడా కార్యక్రమాలను అంగన్‌వాడీ టీచర్లు, ఐసీడీఎస్, సీడీపీవో సిబ్బంది ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. డిచ్‌పల్లి మండలంలోని యానంపల్లి రైతువేదికలో డీడబ్ల్యూవో రసూల్‌బీ హాజరై మాట్లాడారు. గర్భిణులు, బాలింతలు, పిల్లల తల్లులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పాటించాలని అన్నారు. అర్హులు ఆరోగ్యలక్ష్మి భోజనాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం సామూహిక సీమంతాలు, అన్నప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించారు.

కోటగిరి మండలంలోని లింగాపూర్ అంగన్‌వాడీకేంద్రంలో అంగన్‌వాడీ టీచర్లు గోదావరి, స్వరూప ఆధ్వర్యంలో వివిధ రకాల వంటకాలు తయారు చేసి.. గర్భ